రంజాన్ మాసంలో పేదలను ఆదుకోవాలి



చార్మినార్: రంజాన్ మాసంలో పేదలను ఆదుకోవాలని మజ్లిస్ బచావ్ తహ్రీక్(ఎంబీటీ) పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కార్పొరేటర్ అంజదుల్లాఖాన్ అన్నారు. చంచల్‌గూడలోని దారుల్ అమన్ క్యాంప్‌లో యాకుత్‌పురా శాసన సభ నియోజకవర్గంలోని పలు బస్తీలకు చెందిన ఆటో డ్రైవర్లకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి తాము అందరి కన్నా ముందున్నామన్నారు. ఇప్పటికే పలు బస్తీలకు చెందిన పేద మహిళలకు సహాయ సహకారాలు అందజేస్తున్నామన్నారు.

సైబర్ సేఫ్టీపై అవగాహన



ఉషారాణికి బొకే అందజేస్తున్న ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం

చార్మినార్: సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని నమ్మి సైబర్ ప్రమాదాలకు గురి కావొద్దని యూడబ్ల్యూఎం యువత సొసైటీ సభ్యురాలు ఉషారాణి అన్నారు. శనివారం డాన్ హైస్కూల్‌లో జరిగిన సైబర్ సేఫ్టీ అండ్ డిజిటల్ లిట్రసీ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మొబైల్ ఫోన్లలో మెసేజ్‌ల రూపంలో లేదా వాట్సాప్‌లో వచ్చే మోసపూరితమైన సమాచారాన్ని నమ్మి నష్ట పోకూడదని ఆమె సలహా ఇచ్చారు. సోషల్ మీడియాల ద్వారా తమ వ్యక్తిగత వివరాలను ఎలా గోప్యంగా ఉంచుకోవాలో ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ ప్రమాదానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాన్ విద్యాసంస్థల చైర్మన్ ఫజల్ ఉర్ రెహమాన్ ఖుర్రం, శజీవుల్లా ఫిరాసత్, విద్యార్థిని, విద్యార్థులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలపై హింసను అరికట్టాలి



నిరసన ప్రదర్శనలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు, మహిళలు

సంతోష్‌నగర్: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ సౌత్ జిల్లా సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సంతోష్‌నగర్‌లో ప్రదర్శన, సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ ఎస్.వి.రామ, సీఐటీయూ మాజీ రాష్ట్ర కోశాధికారి ఎండీ అబ్బాస్ హాజరై ప్రసంగించారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసను అరికట్టాలని.. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రావణ్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు మీనా, కిషన్, కోటయ్య, జంగయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి శశికళ, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలు నాయక్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్, రాజ్ కుమార్, ప్రసాద్, రామ్ కుమార్, ప్రమీళ, కవిత తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి



చార్మినార్: ఎమ్మెల్యే కోటాలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు పాతబస్తీ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కె.వెంకటేష్ టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్‌ను కోరారు. ఈ మేరకు శనివారం గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్‌ను వెంకటేష్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ..పాతబస్తీలో ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని అన్నారు.



కార్వాన్ బంజావాడిలో మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకుడు కృష్ణ తదితరులు



గుడిమల్కాపూర్‌లో ఆశావర్కర్లను సన్మానిస్తున్న దృశ్యం



టోలిచౌకీ టీఎఫ్‌సీవో కార్యాలయంలో..



గాంధీభవన్‌లో మహిళలకు మెమొంటోలు అందజేస్తున్న నిర్మల్‌కుమార్‌యాదవ్



పురస్కార గ్రహీతలతో సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ తదితరులు



శీతల్ చౌహాన్‌ను సత్కరించిన ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి



ఫెర్నాండెజ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో..



మహిళలను సన్మానిస్తున్న కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ వికాస్ చంద్ర



కార్వాన్ అసెంబ్లీ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మాధవిని సన్మానిస్తున్న జియాగూడ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినోద్ చౌగ్లే తదితరులు



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో.. మాట్లాడుతున్న సూరేపల్లి నంద

వనితా వందనం..

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. సాధికారత దిశగా మహిళలు అడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న, ప్రతిభ కనబరుస్తున్న మహిళలను సన్మానించారు. అలాగే పలుచోట్ల పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి దుస్తులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



మహిళలను సత్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, చంద్రశేఖర్



ధూల్‌పేటలో మహిళలను సన్మానిస్తున్న డిస్ట్రిక్ చైర్మన్ పర్సన్ లయన్ గోపిశెట్టి ప్రమోద్, బీజేపీ సిటీ కార్యవర్గ సభ్యులు నర్సింగ్ గౌడ్ తదితరులు



నవ్య సాహితీ సమితి, నవ్య నాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో..



దూద్‌బౌలిలో..



డాక్టర్ రజనిరెడ్డిని సత్కరిస్తున్న బహదూర్‌పురా కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజేస్‌కుమార్ తదితరులు



లలితాబాగ్‌లో..



కట్టెలగూడలోని మాస్టర్స్ కాన్సెప్ట్ స్కూల్‌లో..



బేగంబజార్‌లో మాట్లాడుతున్న ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి శశికళ



ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి కార్యాలయంలో..

ఘనంగా పెండ్యాల జయంతి

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శోభా ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో స్వర చక్రవర్తి పెండ్యాల జయంతి వేడుకలను శనివారం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ విజ్ఞాన విశారద ఎస్వీ రామారావుకు పెండ్యాల స్మారక పురస్కారం చలనచిత్ర లక్ష్యయ లక్షణ విద్వన్మతానువర్తి బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయనీ గాయకుల సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సినీ సంగీత దర్శకులు మాదవపెద్ది సురేష్, వంశీ సంస్థల వ్యవస్థాపకులు వంశీ రామరాజు, యువకళావాహిని అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ, పెండ్యాల కూతుళ్లు సుజాత, వనజ, అకాడమి వ్యవస్థాపక అధ్యక్షురాలు శోభారాణి పాల్గొన్నారు.



ఎస్వీ రామారావు దంపతులకు పురస్కారాన్ని అందజేస్తున్న మాదవ పెద్ది సురేష్ తదితరులు

వచ్చే ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

గోల్కొండ: వచ్చే ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గంలో బీజేపీ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి టి.అమర్‌సింగ్ అన్నారు. కార్వాన్ డివిజన్ బీజేపీ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నికైన ఉద్దడి జగదీష్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కార్వాన్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన పదాధికారులకు నియామక ఉత్తర్వులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశాన్ని పదేళ్లుగా సుస్థిరంగా పాలిస్తున్న ప్రధాని మోదీని అభిమానించే వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతుంతదన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా కె.బాలకృష్ణ, భరత్‌కుమార్, ఉపాధ్యక్షులుగా నరేష్‌జాదవ్, మోర్ వెంకటేష్, ఏ.ప్రేమ్‌కుమార్, డి.దయానంద్, కోశాధికారిగా సాయికుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా ఎస్.గోపాల్, యువ మోర్చా అధ్యక్షుడిగా గోవింద నియమితులయ్యారు.



బీజేపీ నూతన పదాధికారులతో అమర్‌సింగ్

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి



గౌలిపురా: అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..హరిబౌలి గజానంద్ వ్యాయామశాల సమీపంలో 55 ఏళ్ల ఓ వ్యక్తి పండ్ల వ్యాపారం నిర్వహిస్తూ ఫుట్‌పాత్‌పై ఉండేవాడు. 20 రోజులుగా అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నాడు. ఈ నెల 6న అతను కదలకుండా ఉన్నాడని తోటి పండ్ల విక్రేత స్థానిక మెడికల్ షాపు నిర్వాహకుడు చంద్రశేఖర్ తెలిపాడు. ఆయన రాత్రి 9 గంటల సమయంలో అతడిని లేపేందుకు ప్రయత్నించగా స్పందన లేకుండా పోయింది. ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు, 108 సిబ్బంది ఆ వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా గుర్తు తెలియని వ్యక్తి పేరు లక్ష్మణ్‌గా స్థానికులు చెబుతున్నట్లు పోలీసులు తెలిపారు.

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

లంగర్‌హౌస్: ఒంటికి నిప్పంటించుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ వివరాల ప్రకారం.. లంగర్‌హౌస్ ప్రశాంత్‌నగర్‌లో ప్రేమ్‌కుమార్, రమ్య దంపతులు నివాసముంటుండగా ప్రేమ్‌కుమార్ ఆటో నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందుల విషయమై శుక్రవారం రాత్రి ఇరువురు గొడవపడటంతో ప్రేమ్‌కుమార్ ఇంటి నుంచి బయటకు వచ్చాడు. పెట్రోల్ తీసుకొని లంగర్‌హౌస్ ప్రధాన రహదారి ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని నిప్పంటించుకున్నాడు. గమనించిన స్థానికులు మంటలార్పి ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా ప్రేమ్‌కుమార్ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు.

‘చక్కటి చేతిరాతతో భవిష్యత్తు మారుతుంది’

జియాగూడ: చక్కటి చేతిరాతతో భవిష్యత్తు మారుతుందని కుల్సుంపురా ఏసీపీ మునావర్ అన్నారు. ఈ మేరకు శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి చేతిరాత పోటీల్లో జియాగూడకు చెందిన విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులు 180 అవార్డులను గెలుచుకున్నారు. ఈ మేరకు విద్యాశ్రీ హైస్కూల్ చైర్మన్ శ్యామ్ వెరా ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందజేసే కార్యక్రమం ఏర్పాటైంది. ఈ సందర్భంగా అక్షర్ హ్యాండర్ రైటింగ్ అకాడమీ ద్వారా ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం శ్యామ్‌వెరా మాట్లాడుతూ..టాప్–10లో మోక్ష 1వ తరగతి విద్యార్థిని గెలుపొందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ యూత్ అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ.. నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సునిత శ్యామ్‌వెరా, అకాడమీ నిర్వాహకులు మీర్జా తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలు అందజేసిన ఏసీపీ మునావర్ చైర్మన్ శ్యామ్‌వెరా, కిరణ్ తదితరులు

నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

విజయనగర్‌కాలనీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాసబ్‌ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో శనివారం సిరి శక్తి పేరిట చిత్ర ప్రదర్శనలు ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫైనార్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎంల్ ఆనంద్‌రావు, యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పేర్వారం పద్మావతి, ప్రముఖ కళాకారుడు రమణారెడ్డి మాట్లాడుతూ..ఎగ్జిబిషన్‌లో కొలువైన ప్రతి చిత్రంలో జీవం ఉట్టిపడుతుందని కొనియాడారు. ఈ ప్రదర్శనను ఈ నెల 15వ తేదీ వరకు తిలకించవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంద్రజాలికుడు చొక్కాపు వెంకటరమణ, గుర్రం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



బోర్‌వెల్ పనులు ప్రారంభం

గోల్కొండ: కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని అన్ని వర్గాల శ్మశానవాటికలను అభివృద్ధి చేయడానికి ప్రతి యేటా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం నానల్‌నగర్ ఫ్లోర్ మిల్ వద్ద గల హిందూ శ్మశానవాటికలో ఆయన బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్లిస్ పక్కా సెక్యూలర్ పార్టీ అని అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ వస్తున్నామన్నారు. బోనాల సమయంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నానన్నారు. క్రిస్టియన్ సోదరుల కోసం గత సంవత్సరం క్రైస్తవ శ్మశానవాటిక కోసం స్థలం కేటాయించడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ఆలయాల అభివృద్ధి విషయంపై ఆలయ కమిటీ ప్రతినిధులు నేరుగా తనను కలవవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, శ్మశానాటిక ప్రతినిధులు ఎం.నర్సింహ, సోమారపు జనార్దన్ తదితరులున్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

జీఎన్‌ఐటీఎస్‌లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



గోల్కొండ: ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాల వల్ల ఇంజినీరింగ్ కళాశాలల విభాగాధిపతులు, అధ్యాపకులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని షేక్‌పేట్ జి.నారాయణమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. ఫిన్‌టెక్స్ అప్లికేషన్స్–డేటా గోప్యత అనే అంశంపై జీఎన్ఐటీఎస్‌లో జరిగిన మూడు రోజుల సమావేశం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జాతీయ స్థాయి సెమినార్‌లు, అవగాహన సదస్సులు, క్రీడాపోటీలకు తమ కళాశాల వేదిక కావడం తమ అదృష్టమన్నారు. తెలంగాణలోని 24 ఇంజినీరింగ్ కళాశాలలు, మూడు విశ్వవిద్యాలయాలకు చెందిన 50 మంది ఫ్యాకల్టీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రొఫెసర్ పద్మావతి రాజశేఖరన్, కార్యక్రమం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.రవిచంద్ర, డాక్టర్ ఎం.సీత, డాక్టర్ కల్యాణి, డాక్టర్ ఏ.శారద, ఆర్.మమత తదితరులున్నారు.

పవిత్ర గ్రంథంతో విడదీయరాని బంధం



సాక్షి, సిటీబ్యూరో: పవిత్ర గ్రంథం ఖురాన్‌తో ఇహ లోకం, పరలోకం ముడిపడి విడదీయరాని బంధంగా ఉందని హైదరాబాద్ అరబిక్ స్టడీస్ డైరెక్టర్ ముఫ్తీ సయ్యద్ అసిఫుద్దీన్ నద్వీ ఖాస్మీ అన్నారు. అరబిక్ భాషా సంస్థ 20వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఖురాన్‌ను మార్గదర్శక గ్రంథంగా గుర్తించడంపై ఉద్ఘాటించారు. పవిత్ర గ్రంథాన్ని కేవలం చదవడమే కాకుండా అర్థం చేసుకొని ఆచారించాలన్నారు. ఈ సందర్భంగా నాలుగేళ్ల ఆన్‌లైన్ తఫ్సీర్ కోర్సు పూర్తి చేసిన 150 మంది విద్యార్థులకు, ఏడాది ఆన్‌లైన్ అరబిక్ కోర్సు 80 మంది గ్రాడ్యుయేట్లకు షరీఉద్దీన్ ముహమ్మద్ అబ్దుల్ ఖాదిర్ సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ‘సప్లికేషన్ ఫర్ ఫాస్టింగ్’ఆంగ్ల–రోమన్ వెర్షన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా అహ్మద్ అబ్దుల్ రవూఫ్ ఖాస్మీ, అయూబ్ బుఖారీ, జాఫర్ అలీ ఖాన్, ఇనామ్ అహ్మద్, షాలేష్ ముఖీముద్దీన్, ఫిర్దౌస్ అలీ షాదాబ్ అబ్దుల్ రెహమాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.